JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | శనివారం 15-11-2025
Medchal - Malkajgiri | Saturday 15-11-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 169 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 169 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



# జూబ్లీహిల్స్ పీఠం కాంగ్రెస్‌దే..

- **భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. తొలి రౌండ్ నుంచే కాంగ్రెస్ ఆధిక్యం కనబరిచింది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోగా, బీజేపీ డిపాజిట్ కోల్పోయింది. ఈ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.



జయభేరి, హైదరాబాద్ :

జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. 24,729 ఓట్ల మెజారిటీతో గెలిచిన నవీన్ యాదవ్ గెలిపొందారు. పోస్టల్ బ్యాలెట్ మొదలు ఫస్ట్ రౌండ్ నుంచి చివరి వరకు కాంగ్రెస్ ఆధిక్యత కొనసాగింది. రౌండ్ రౌండ్‌కు మెజార్టీ పెరుగుతూ వచ్చింది. ముఖ్యంగా షేక్‌పేట్, వెంగళ్‌రావు నగర్, రెహమత్ నగర్ డివిజన్లలో కాంగ్రెస్‌కు మంచి ఆధిక్యం లభించింది. దీంతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించింది.

...మిగతాది 2 లో



2 లో

# రాహుల్ గాంధీ.. కేటీఆర్ ఐరన్ లెగ్స్

- రాహుల్ గాంధీ ఇక పట్టీ గేమ్ కే పరిమితం
- బెంగాల్ తోపాటు తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం
- మైనారిటీలంతా ఏకమై కాంగ్రెస్ ను గెలిపించారు
- ఇక హిందువులందరినీ ఏకం చేస్తా.. కాంగ్రెస్ ను ఓడిస్తాం
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోయింది
- బీఆర్ఎస్ ఉప ప్రాంతీయ పార్టీగా మారింది
- లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



# రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం

తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 8 వ తేదీన రెండో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధికి సాధించాలన్న లక్ష్యంతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 దార్శనిక పత్రాన్ని వచ్చే డిసెంబర్ 9 వ తేదీన ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రోడ్ మ్యాప్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ తదితర అంశాలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుతో కలిసి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రూపొందించే పాలసీ ఆధారంగానే భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుందని, విధానపరమైన ప్రణాళిక ఉంటే పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుందని చెప్పారు. పాలసీ డాక్యుమెంట్ ప్రభుత్వంలోని శాఖల వారిగా ఉండాలని, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 లో ఆయా అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోగా శాఖల వారిగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం కావాలని చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, సంబంధిత ఇతర అంశాలపై ఎప్పటికప్పుడు ఉప ముఖ్యమంత్రి గారు సమీక్షలు నిర్వహిస్తారని, సమ్మిట్‌ను విజయవంతం చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానించాలని, అలాగే అందుకు తగిన విధంగా భద్రత విషయంలో కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# కులం లేదు.. కూటమి లేదు..

ప్రతి ఎన్నికలోనూ మోదీ స్ట్రాటజీ మారుతుంది. ప్రతి రాష్ట్రంలోనూ ఆయన ప్రసంగం తీరు చేంజ్ అవుతుంది. రొడ్డకొట్టుడు ఉపన్యాసాలు, పసలేని విమర్శలు ఆయన నోటి నుంచి రావు. ప్రజలకేం కావాలో, ప్రజలు తన పార్టీ నుంచి ఏం ఆశిస్తున్నారో అర్థం చేసుకున్నాకే ఆయన వ్యూహాలుంటాయి. ఎత్తులుంటాయి. అందుకే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నమో జైత్రయాత్ర కొనసాగుతున్నది.

- **ఓటర్ నాడి పట్టిన నేత.. వన్ అండ్ ఓన్లీ వన్‌మేన్ షో!**
- **జంగల్ రాజ్, కట్టా సర్కార్ ఖతం**
- **ఈ దెబ్బకు కాంగ్రెస్‌లో మరో చీలిక ఖాయం.. ప్రధాని మోదీ**

జయభేరి, జయభేరి, న్యూఢిల్లీ:

పోల్ గ్రౌండ్‌లో ఓడిపోతామన్న భయంలేదు. రాజకీయ యుద్ధం వస్తే తానే ముందంటూ పరుగులు పెడతారు. ఎవరి లెక్కలు వేసినా వారి సమీకరణం వారిదే.. ఎవరు ఏ స్ట్రాటజీ వేసినా చెదరని మెజారిటీ ఆయనదే. ఆయన పేరు ప్రజల నినాదాల్లో మార్మోగుతున్నప్పుడు ప్రత్యర్థుల వెన్నులో వణుకు కూడా ఒక్కటే . అసెంబ్లీ నుంచి లోక్‌సభ

...మిగతాది 2 లో





# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కొత్త ఉత్సాహం బలాన్నిచ్చింది

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

జయభేరి, హైదరాబాద్ :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకు కొత్త ఉత్సాహం, బలాన్నిచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలు స్పష్టంగా తీర్పునిచ్చారని తెలిపారు. ఇది నిజంగా తమకు సానుకూలమైన అంశమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ..నియోజకవర్గ స్థానిక నాయకత్వం అద్భుతంగా కష్టపడిందని అన్నారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్

...మిగతాది 2 లో



2 లో

# ఎర్రచందన అక్రమ రవాణాని అడ్డుకున్న ప్రజలు

- **స్మగ్లర్ల వాహనాన్ని వెంబడించి పట్టుకున్న అప్పినపల్లి గ్రామస్తులు**
- **అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యాన్ని మెచ్చుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

# ఏపిలో డౌన్ స్టీమ్ స్టీల్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటుచేయండి

- **శ్యామ్ మెటాలిక్స్ ఎండి షీజిత్ అగర్వాల్ తో మంత్రి లోకేష్ భేటీ**

జయభేరి, విశాఖపట్నం:

శ్యామ్ మెటాలిక్స్ & ఎనర్జీ లిమిటెడ్ (SMEL) ఎండి షీజిత్ అగర్వాల్ తో రాష్ట్ర విద్య,



2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## జూబ్లీహిల్స్ పీఠం కాంగ్రెస్‌దే..

బీఆర్ఎస్ రెండో స్థానంలో నిలిచి.. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. మరోవైపు బీజేపీకి బిగ్ షాక్ తగిలిందని చెప్పొచ్చు. ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయారు. కౌంటింగ్ మధ్యలో నుంచే బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి వెళ్లిపోయారు. మొత్తంగా లెక్కించిన 1,94,631 ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,945, BRS అభ్యర్థి 74,234 ఓట్లు రాగా.. BJP అభ్యర్థి(17,041) డిపాజిట్ కోల్పోయారు. నవీన్ యాదదవ్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు గెలుపు సంబరాల్లో మునిగిపోయింది. గాంధీభవన్ వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని నేతలు, కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో మంత్రులు సైతం పాల్గొన్నారు. హైదరాబాద్ మాత్రమే కాకుండా రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. మండల, జిల్లా కేంద్రాల్లో టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఇక ఇప్పటివరకు షేక్‌పేట్, వెంగళ్‌రావు నగర్, రెహమత్ నగర్ డివిజన్ల ఓట్ల లెక్కింపు పూర్తైంది. ఈ మూడు డివిజన్లలోనూ కాంగ్రెస్‌కు భారీ ఆధిక్యత వచ్చింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కొత్త ఉత్సాహం బలాన్నిచ్చింది

అభ్యర్థి మాగంటి సునీత రాజకీయాలకు కొత్త అయినప్పటికీ అద్భుతంగా పనిచేశారని.. పోరాటం చేశారని అన్నారు. ఆమెకు అభినందనలు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను అద్భుతంగా పోషించిందని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు పెట్టడంలో బలంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇది కొనసాగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసని అన్నారు. ప్రతి సర్వేలో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎలా చెప్పింది.. ఆఖరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలు చూశారని అన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నయం బీఆర్ఎస్‌నే అని ప్రజలు స్పష్టం చేశారని తెలిపారు.2014 నుంచి 2023 వరకు దాదాపు ఏడు ఉప ఎన్నికలు జరిగాయని కేటీఆర్ తెలిపారు.

ఈ ఉప ఎన్నికల్లో అప్పటి ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికల్లో కూడా గెలవలేదని గుర్తుచేశారు. దాదాపు ఐదింటిలో తాము గెలిచామని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలో కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు సీట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించామని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని పేర్కొన్నారు. హామీల ఎగవేతను బాకీ కార్డుల రూపంలో ప్రధాన చర్చనీయాంశంగా చేయగలిగామని అన్నారు. ఇది బీఆర్ఎస్ సాధించిన విజయమని స్పష్టం చేశారు.

**డైవర్షన్ రాజకీయాలు చేయలేదు**

ఎన్నికల్లో లబ్ధి కోసం కులం, మతం పేరుతో డైవర్షన్ రాజకీయాలు చేయలేదని కేటీఆర్ తెలిపారు. బూతులు అస్సలు మాట్లాడలేదని పేర్కొన్నారు. హుందాగా కేవలం ప్రజాసమస్యలపై మాత్రమే కొట్లాడామని తెలిపారు. జనాలకు అవసరమైన పాయింట్లను మాత్రమే చర్చకు పెట్టామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎంత కవ్వించేందుకు యత్నించినా కూడా సమన్వయం పాటించామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశామో కూడా తెలిపామని అన్నారు. 5328 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లెక్కలతో సహా ప్రజల ముందు పెట్టామని అన్నారు.

కాంగ్రెస్ ఎగ్గొట్టిన వాటిని కూడా లెక్కలతో సహా ఇంటింటికీ తీసుకెళ్లామని తెలిపారు. బస్సు చార్జీల పెంపుపై నిరసన, బస్తీ దవాఖానాల్లో పర్యటించి ప్రభుత్వ యంత్రాంగంలో చలనం తీసుకొచ్చాం.. హైడ్రా విధ్వంసంపై ప్రభుత్వాన్ని ఎండగట్టాం.. ఆటో అన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. హైదరాబాద్‌లో రోడ్ల దుస్థితి విషయంలో కూడా ప్రభుత్వాన్ని కదిలించాం. శాంతి భద్రతల విషయంలో కూడా మా నిరసనను తెలిపాం.' అని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలనే కేంద్ర బిందువుగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హుందాగా నిర్వహించిందని అన్నారు. తద్వారా ప్రభుత్వం కూడా మాట్లాడకతప్పని అనివార్యత కల్పించామని తెలిపారు. రెండేళ్లలో ఒక్కసారి కూడా సమీక్ష చేయని ముఖ్యమంత్రి.. ఆఖరి రోజు ఆరు గ్యారంటీల మీద సమీక్ష చేయని పరిస్థితి వచ్చిందంటే అది బీఆర్ఎస్ విజయమే అని స్పష్టం చేశారు. రెండేళ్లలో మైనార్టీలకు స్థానం లేదు.. దీనిపై బీఆర్ఎస్ గట్టిగా మాట్లాడి.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాల్సిన అనివార్యతను కల్పించామని అన్నారు.

## ఎర్రచందన అక్రమ రవాణాని అడ్డుకున్న ప్రజలు

ఎర్రచందనం అక్రమ రవాణాపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఆయన అందిస్తున్న భరోసా ప్రజల్లో చైతన్యం నింపుతోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో చిత్తూరు జిల్లా, అప్పినపల్లి గ్రామస్తులు ఎర్రచందనం దొంగల ఆటకట్టించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకుని దుంగలను అటవీశాఖ అధికారులకు పట్టించారు. అక్రమంగా రవాణా చేస్తున్న 10 ఎర్రచందనం దుంగలను, ఆ గ్రామ ప్రజల సహకారంతో శుక్రవారం ఉదయం అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఆపరేషన్ లో సహకరించిన అప్పినపల్లి గ్రామస్తులను పవన్ కళ్యాణ్ అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలకు తమవంతు సహకారం అందించాలన్న ఉద్దేశంతోనే దుంగల దొంగల వాహనాన్ని వెంబడించినట్టు అప్పినపల్లి గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక టవెరా వాహనం అనుమానాస్పదంగా దూసుకువెళ్లింది. అటవీ అధికారులు ఆ వాహనాన్ని వెంబడించగా, వారు బెంగళూరు వైపు వేగంగా వెళ్లిపోయారు. మార్గమధ్యంలో వాహనం నుంచి దూకి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వాహనంలో ఉన్న డ్రైవర్ వేగంగా నడుపుకొంటూ ముందుకు వెళ్లాడు. అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో చిత్తూరు జిల్లా, అప్పినపల్లి గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించారు. దీంతో డ్రైవర్ కూడా వాహనాన్ని ఒక పక్కన ఆపి పారిపోయాడు. అటవీశాఖ అధికారులు, పోలీసులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా 10 ఎర్రచందనం దుంగలు దొరికాయి. సమాచారాన్ని అటవీ అధికారులు ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఎర్ర చందనం దొంగల ఆటకట్టించే క్రమంలో గ్రామస్తులు చూపిన చొరవ, ధైర్యాన్ని పవన్ కళ్యాణ్ అభినందించారు.

## ఎపిలో డౌన్ స్ట్రీమ్ స్టీల్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటుచేయండి

ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. డైవర్సిఫైడ్ మెటల్స్, ఎనర్జీ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న శ్యామ్ మెటాలిక్స్... రూ.30వేలకోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తో దేశవ్యాప్తంగా 5వేలమంది నిపుణులైన సిబ్బంది కలిగి ఉంది. ఆసియా, యూరప్, మిడిల్ ఈస్ట్ దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఒరిస్సా, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రాల్లో మ్యాను ఫ్యాక్చరింగ్ హబ్ లు, స్టీల్, అల్యూమినియం ఫ్లాట్ ప్రొడక్ట్స్, ఫెర్రో అల్లాయ్స్, పవర్ జనరేషన్ యూనిట్లు కలిగి ఉంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై శ్యామ్ మెటాలిక్స్ సంస్థ దృష్టిసారించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎపిలో వ్యాల్యూయాడెడ్ డౌన్ స్ట్రీమ్ స్టీల్ ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం ఎపిలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తిస్థాయి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉంది. అనకాపల్లి సమీపంలో ఆర్సెలర్స్ మిట్టల్ సంస్థ రూ.1.35లక్షల కోట్లతో దేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేస్తోంది. ఇక్కడ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తిచేశారు. రాబోయే అయిదేళ్లలో రూ.2,500 కోట్లతో తమ సంస్థను విస్తరించాలని భావిస్తున్నాం, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

# రాహుల్ గాంధీ.. కేటీఆర్ ఐరన్ లెగ్స్

- రాహుల్ గాంధీ ఇక పబ్జీ గేమ్ కే పరిమితం
- బెంగాల్ తోపాటు తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం
- మైనారిటీలంతా ఏకమై కాంగ్రెస్ ను గెలిపించారు
- ఇక హిందువులందరినీ ఏకం చేస్తా.. కాంగ్రెస్ ను ఓడిస్తాం
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోయింది.
- బీఆర్ఎస్ ఉప ప్రాంతీయ పార్టీగా మారింది
- లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- ఎన్నికల ఫలితాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



జయభేరి, హైదరాబాద్ :

భారత దేశంలో రాహుల్ గాంధీ, తెలంగాణలో కేటీఆర్ ఐరన్ లెగ్స్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. బీహార్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ పని ఖతమైందని, రాహుల్ గాంధీ ఇక పబ్జీ గేమ్ ఆడుకోవడానికి పరిమితమవుతాడని అన్నారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ పతనం కొనసాగుతూనే ఉందన్నారు. కంటోన్మెంట్, జూబ్లిహిల్స్ అసెంబ్లీ సిట్టింగ్ స్థానాలను కోల్పోయిన తరువాత కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని కేటీఆర్ చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. బీహార్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎన్డీఏ కూటమికి అధికారాన్ని కట్టబెట్టి నరేంద్రమోదీ నాయకత్వంపట్ల విశ్వాసాన్ని కనబర్చారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీహార్ ప్రజలు విశ్వసించలేదని, అభివృద్ధికే పట్టం కట్టారని చెప్పారు. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో మైనారిటీలంతా ఒక్కటై కాంగ్రెస్ ను గెలిపించారని అన్నారు. రాష్ట్రంలోని హిందువులంతా ఆలోచించాలని కోరారు. ఇకపై హిందువులందరినీ ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, బీజేఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, తమిళనాడు సహ ఇంఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మల్క కొమరయ్య, గౌతంరావు, వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్, వేముల అశోక్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

బీహార్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయ్యింది. 200కుపైగా సీట్లు సాధించడాన్ని స్వాగతిస్తూ అక్కడ కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు. మోదీ నాయకత్వంపై విశ్వాసం, ఆయన చేస్తున్న అభివృద్ధిని గుర్తించి ప్రజలు పట్టం కట్టారు. కాంగ్రెస్ ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా బీహార్ ప్రజలు నమ్మలేదు. అభివృద్ధికే పట్టం కట్టారు. కేంద్రంలోని మోదీ నాయకత్వానికి మద్దతిస్తేనే అధిక నిధులు సాధ్యం, అభివృద్ధి సాధ్యమని నమ్మి ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ 60 స్థానాల్లో పోటీ చేస్తే 5 సీట్లకే పరిమితమైంది. జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీగా మారిపోయింది. రాహుల్ గాంధీ ఇక పబ్జీ ఆడుకోవాల్సిందే. పబ్జీని కేంద్రం నిషేధించినా ఆయన మాత్రం ఇంట్లోనే పబ్జీ గేమ్ ఆడుకుంటాడు. దేశం మొత్తం పోటీ చేస్తామని టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా ప్రకటించుకున్న కేసీఆర్.. పత్తా లేకుండా పోయాడు. చివరకు ఉప ప్రాంతీయ పార్టీగా మారింది. అమిత్ షా చెప్పినట్లుగా అబ్ కీ బార్ 160 పార్ నినాదం సక్సెస్ అయ్యింది. బీహార్ మాది. వచ్చే ఏడాది జరగబోయే బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి రాబోతోంది. 2028లో జరగబోయే తెలంగాణలోనూ కాషాయ జెండాను ఎగరేస్తాం. ఓట్ చోరీపై మాట్లాడుతున్న కాంగ్రెస్ జూబ్లిహిల్స్ లో ఓట్ చోరీ జరగలేదా? చెప్పాలి. రాహుల్ గాంధీ ఇక రాజకీయాలకు సెట్ కాదు. పబ్జీ గేమ్ ఆడుకుంటే బెటర్. తెలంగాణలో హిందువులందరినీ ఏకం చేస్తాం.

ముస్లింలంతా ఏకమై జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ కు ఓట్లేసి గెలిపించారు. కాంగ్రెస్ గెలిచినందున 6 గ్యారంటీలు అమలయ్యే అవకాశమే లేదు. ఉద్యోగులకు డీఏ ఇవ్వరు. రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్డ్ మెంట్ బెన్‌ఫిట్స్ రావు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోయినా గెలిపించారని విర్రవీగే అవకాశముంది. ఆ పార్టీ మెడలు వంచి తీరుతాం. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం మేమేనని చెబుతున్న బీఆర్ఎస్ నేతలను అడుగుతున్నా... అసెంబ్లీకి రాకుండా, ప్రజా సమస్యలపై స్పందించకుండా ఫాంహౌజ్ కే ప్రధాన ప్రతిపక్ష నేత పరిమితమయ్యాడు కదా? మరి ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుంది. కంటోన్మెంట్, జూబ్లిహిల్స్ ఎన్నికల్లో సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుంది? పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా పారిపోయింది. మరి ప్రతిపక్ష పార్టీ ఎట్లా అవుతుందో చెప్పాలి. గత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు డిపాజిట్ కూడా దక్కలేదు. అయినా అధికారంలోకి వచ్చింది. బీజేపీ కూడా జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఆశించిన ఓట్లు రానంత మాత్రాన నిరాశ పడేది లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటుదాం. ఎందుకంటే గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా కూడా ఇయ్యడం లేదు. అక్కడ అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులతోనే. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు వస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడేది, ప్రజా సమస్యలపై నిలదీసే ఏకైక పార్టీ బీజేపీయే. దేశంలో ఐరన్ లెగ్ రాహుల్ గాంధీ. తెలంగాణలో ఐరన్ లెగ్ కేటీఆర్. మాకు బ్రాండ్ అంబాసిడర్లు రాహుల్ గాంధీ, కేటీఆర్ లే. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పటి నుండి బీఆర్ఎస్ పతనం కొనసాగుతూనే ఉంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 99 సీట్లుంటే 56కి తగ్గిపోయాయి. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటే. అందుకే మాగంటి గోపీనాథ్ మరణం, ఆస్తులపై విచారణ జరిపించడం లేదు. గోపీనాథ్ ఆస్తులపై కన్నేశారు. ఆ ఆస్తికి సంబంధించి ఆస్తులను బదలాయిస్తే వాటిపై విచారణ జరపాలి. తెలంగాణ ఏర్పడ్డాక ఇప్పటి వరకు 7గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే ఒక్కటి మినహా అన్నీ అధికార పార్టీయే గెల్చుకుంది.

## గ్లోబలైజేషన్ లో.. ఎలా ఇరుక్కుపోయామో.. తెలుసా!?




మనందరం మెగా గ్లోబలైజేషన్ లో... ఎలా ఇరుక్కుపోయామో
ఈ రోజున మరొకసారి ఆలోచించుకుందాం మిత్రులారా!
నేటి డ్రమ్ముల మోతను సంగీతమంటున్నారు.!
పీలికబట్టల్ని వస్త్ర ధారణ అంటున్నారు.!
భౌతిక అకర్షణను ప్రేమని పిలుస్తున్నారు.!
సహజీవనాన్ని సంసారమంటున్నారు.!
గ్రాఫిక్ గిమ్మిక్కులను సినిమా అంటున్నారు.!
డూప్ ల పోరాటాన్ని హీరోయిజం అంటున్నారు.!
పదవుల పోరాటాన్ని ప్రజాస్వామ్యమంటున్నారు..
అధికార ఆరాటాన్ని రాజకీయమంటున్నారు.!
ఆస్తుల పంపకాన్ని కుటుంబం అంటున్నారు.!
దారితప్పిన సరదాలను సంస్కృతి అంటున్నారు.!
భుక్తి మార్గాన్ని చదువు అంటున్నారు.!
కోరిన కోర్కెలు తీరిస్తేనే... దేవుడంటున్నారు.!
ఆస్తి ఉంటేనే... గొప్పవాడు అంటున్నారు.!
మందు పోయిస్తేనే...మిత్రుడు అంటున్నారు.!
కట్నం తెస్తేనే...భార్య అంటున్నారు.!
సొమ్ములు తెస్తేనే... సంసారం అంటున్నారు.!
కాసులు తెస్తేనే... కాపురం అంటున్నారు.!
నిజాయితీగా ఉంటే... అసమర్థుడంటున్నారు. సక్రమంగా ఉంటే... అమాయకుడంటున్నారు.!
అసత్యాలు మాట్లాడితే... బ్రతక నేర్చిన వాడంటున్నారు.!
నిజం పలికితే... నీ కెందుకు పోవోయ్ అంటున్నారు..!
న్యాయబద్ధంగా ఉంటే... ఎలా బ్రతుకుతాడో అంటున్నారు.!
అన్యాయంగా బ్రతికినా... సక్సెస్...ఎంచక్కా ఉన్నాడంటున్నారు.!
అన్యాయాన్ని ఎదిరిస్తే... అతనికెందుకు అంటున్నారు.!
నిజాయితీగా బ్రతికితే... కూడుపెడుతుందా అంటున్నారు.!



Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సోలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

మాయకమ్మిన జీవితాన్ని శాశ్వతమనుకుంటున్నారు.!
మరణమనే మహా సత్యాన్ని విస్మరిస్తున్నారు.!
పరిస్థితులకు అనుగుణంగా పాత అర్థం చెరిగిపోయి, ప్రయోజనాలకు అండగా... సరికొత్త పరమార్ధం ఆవిర్భవిస్తోంది.!
స్వార్ధ కాంక్షాణుగుణంగా... విపరీతార్థం ఆవిష్కృతమవుతోంది.!
ఇదే గ్లోబలైజేషన్ మహిమ అంటే, టెక్నాలజీ పెరిగింది... సౌకర్యం పెరిగింది... విలాసం పెరిగింది... విజ్ఞానం పెరిగింది... కాలుష్యం పెరుగింది... ఖర్చు పెరిగింది... కల్తీ పెరిగింది... రసాయన బంధం పెరిగింది... అన్నీ పెరిగాయి... కానీ! పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు మన ఆయుష్ ప్రమాణం మాత్రం 50% పైగా తగ్గింది.. రోగం తెలియని చికిత్సలు.. శవాలకు రక్తపరీక్షలు... వ్యాధి పెద్ద వ్యాపారం దహించనున్న గ్లోబల్ వార్మింగ్.... భావితరాలకు వార్నింగ్.. అయినా లేనట్లు.. ఏమీ తెలియనట్లు నటించే మనం మరొక్కసారి పునరాలోచించుకుందాం మిత్రులారా! శంభాల 360 సొల్యూషన్ లో ప్యూరిటీ అవుదాం...

## కులం లేదు.. కూటమి లేదు..



వరకూ.ప్రతి ఎన్నిక, ప్రతి యుద్ధం చెబుతున్న మాట ఒకటే..“లెక్కలు వేరైనా... లెజెండ్ ఒక్కరే. ఆయనే ప్రధాని మోదీ. బీహార్ విజయం.. చిన్న కథ కాదు. పార్టీలు మారాయి...ప్రచార శైలులు మారాయి... కానీ మోదీపై ఉన్న ఓటరు నమ్మకం మాత్రం తగ్గలేదు. ఓటు బ్యాంకులు కదిలాయి. కూటములు మారాయి . . . కథానాయకులు మారారు..కానీ విక్టరీ తర్వాత వినిపించిన పేరు ఒక్కటే..అదే మోదీ. బీహార్ గల్లీలో వీచిన మోదీ గాలి.. జాతీయ రాజకీయాల్లో తుఫానులా మారబోతోందా..? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇది కేవలం ఒక పార్టీ విజయం కాదు.. స్ట్రాటజీ ఎలా ఉండాలి, ప్రచారం ఎలా నడపాలి, నాయకత్వం ఎలా పని చేయాలి. అన్నదానికి మోదీ మరోసారి ఒక నమూనా చూపించాడు. బీహార్ అంటే సాధారణ ఓటరున్న రాష్ట్రం కాదు. నరనరాన కులం తాలూకూ భావజాలం నిండిన రాజ్యం. అనేక సంఘటనలతో కూడిన చరితం. సమీకరణాలు ఎటు కదిలినా ఫలితాలు మరోలా వచ్చే నేల.అలాంటి నేలపై మరోసారి మోదీ మ్యాజిక్ చూపారు. మోదీ ప్రచారశైలి మొత్తం ఒక సందేశం చుట్టూనే తిరిగింది. బీహార్‌లో ఎన్డీఏ అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం నుండి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. “జై ఛఠీ మైయా” నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు ప్రధాని మోదీ. బీహార్ ఫలితాలపై ప్రధాని మోదీ మాట్లాడుతూ, “ఈ భారీ విజయం, ఈ అచంచల విశ్వాసం.. బీహార్ ప్రజలు సంచలనం సృష్టించారు. ఎన్డీఏ నేతలు, ఎన్డీఏ కార్యకర్తలం కృషితో దేశ ప్రజలను సంతోషపరుస్తూనే ఉన్నాము. ప్రజల హృదయాలను గెలుచుకున్నాము. అందుకే ఈరోజు బీహార్ మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందని చూపించింది” అని అన్నారు. “బీహార్ ప్రజలు అభివృద్ధి చెందిన బీహార్ కు ఓటు వేశారు. బీహార్ ప్రజలు సంపన్న బీహార్ కు ఓటు వేశారు. ఎన్నికల ప్రచారంలో, బీహార్ ప్రజలను రికార్డు సంఖ్యలో ఓటు వేయమని కోరాను. బీహార్ ప్రజలు అన్ని రికార్డులను బద్దలు కొట్టారు. ఎన్డీఏకు అఖండ విజయం అందించాలని బీహార్ ప్రజలను కోరాను. బీహార్ ప్రజలు నా అభ్యర్థనను అంగీకరించారు” అని ప్రధాని మోదీ అన్నారు. “నేను జంగిల్ రాజ్, కట్టా సర్కార్ గురించి మాట్లాడినప్పుడు, RJD ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు. అయితే, ఇది కాంగ్రెస్‌ను కలవరపెట్టేది. కట్టా సర్కార్ ఎప్పటికీ బీహార్‌కు తిరిగి రాదని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. “ఈసారి ప్రజలు భయం లేకుండా ఓటు వేశారు. 2010 తర్వాత బీహార్ ఎన్డీఏకు అతిపెద్ద ఆధిక్యాన్ని ఇచ్చింది. మహా కూటమి బుజ్జగింపు సూత్రం MYని సృష్టించింది. నేటి విజయం మహిళలు, యువత కోసం సానుకూల MY సూత్రాన్ని సృష్టించింది. జంగిల్ రాజ్ మతపరమైన MY సూత్రానికి ప్రజలు ముగింపు పలికారు. నేడు, దేశంలో అత్యధిక సంఖ్యలో యువత ఉన్న రాష్ట్రాలలో బీహార్ ఒకటి. ఇందులో ప్రతి మతం, ప్రతి కులం నుండి యువత ఉన్నారు. ఈ రోజు, నేను బీహార్ యువతను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.” అని ప్రధాని మోదీ అన్నారు. “బీహార్ విజయం బిడ్డలు, తల్లుల విజయం. బీహార్‌లో ఎప్పటికీ అడవి రాజ్యం తిరిగి రాదు. ఇప్పుడు బీహార్‌లో బుజ్జగింపు స్థానంలో సంతృప్తి ఉంది. భారతదేశ అభివృద్ధిలో బీహార్ ప్రజలకు పెద్ద పాత్ర ఉంది. బీహార్ అభివృద్ధి ఇప్పట్లో ఆగదు” అని ప్రధాని మోదీ అన్నారు. అంతకు ముందు బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న ప్రధాని మోదీ, బిహారీ శైలిలో గంచా (కండువా) చుట్టి జనాన్ని పలకరించారు. గతంలో, బీహార్‌లోని బెగుసరాయ్‌లోని సిమారియా వంతెన వద్ద ఆయన గంచాను చుట్టి పలకరించారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా , బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రధాని మోదీకి తామర విత్తనాల దండతో స్వాగతం పలికారు.

# డివిజన్ లో అభివృద్ధి పనుల శంకుస్థాపన

- చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 50 లక్షల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

జయభేరి, ఉప్పల్ :




ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి & కార్పొరేటర్ బన్నాల చిల్కానగర్ డివిజన్ లో పలు కాలనీలో బస్తీల్లో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో కోటి రూపాయల వ్యయంతో నూతన కల్వర్టు నిర్మాణ పనులు చేపడుతున్నామని.. సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీవరేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి దాస్ రేషన్ షాప్ వరకు, చిల్కానగర్ అవుట్ పోస్ట్ వెనకాల కట్ల దౌఖాన గల్లీ నుండి మెడిప్లస్ మెడికల్ షాప్ వరకు, చిల్కానగర్ శివాలయం నుండి బొడ్రాయి వరకు నూతన సీవరేజ్ పైప్ లైన్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. చిల్కానగర్ డివిజన్ లో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని, దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సుమారు 80% పనులు పూర్తయ్యాయని మిగతా 20% పనులు కూడా త్వరతగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపడతామని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు ముఖ్యంగా కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి.. షాది ముభారక్ చెక్కుల పంపిణీ

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, కాప్రా:

కాప్రా మండల కార్యాలయంలో కాప్రా మండలానికి చెందిన 95 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో MRO రాజేష్, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు స్టడీ మెటీరియల్సు అందజేసిన ఎస్సై

జయభేరి, తుర్కపల్లి, నవంబర్ 14 :

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని ఆదరణ చిల్డ్రన్స్ హోమ్స్ లో బాలల దినోత్సవం సందర్భంగా ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేశారు పిల్లలు బాగా చదువుకొని సమాజంలో మంచి పేరు మంచి స్థాయిలో ఉండేలా భావి భవిష్యత్తుకు అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గుగులోతు రవి, షేక్ మీరా హుస్సేన్, చేతరాజు శ్రీను, నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం

జయభేరి, సైదాపూర్ :




సైదాపూర్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ అభ్యర్థులు ఘనంగా విజయోత్సవాలు సంబరాలను నిర్వహించిన మండలకాంగ్రెస్,పార్టీఅధ్యక్షులు దొంత సుధాకర్, జూబ్లీహిల్ ఎన్నికల్లో గెలవడం ద్వారా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్(మాపై) మరింత బాధ్యత పెరిగిందని,రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని సైదాపూర్ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటనలో తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ,రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామని,ఇలాంటి తీర్పు ద్వారా అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామని అన్నారు.ఉప ఎన్నికల్లో ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను నిలబెట్టడం ద్వారా బీసీలపై నిజమైన కమిట్మెంట్ కాంగ్రెస్ పార్టీకి ఉందని మరోసారి రుజువైందని అన్నారు.నూతనంగా ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ కుమార్ యాదవ్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, సైదాపూర్ మండలంలోని వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. సీనియర్ నాయకులు, గుండారపు శ్రీనివాస్, మిట్టపల్లి కిట్టయ్య, లంక దాసరి మల్లయ్య, కిషన్ నాయక్, వెంకటేశం, ఎర్రల శ్రీనివాస్, సారబుట్ల రాజిరెడ్డి, కొత్తమహేందర్రెడ్డి,అనుగొనిశ్రీనివాస్, బొమ్మగా ని రాజు, నవీన్, పూసల అంజన్న, బొద్దుల తిరుపతి, అనిల్, రాహుల్, వెంకటేష్, అజయ్, రాజేష్,గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తుదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు

- అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అరుంధతి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నుల పంపిణీ
- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్న అరుంధతి వెంకట్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, నవంబర్ 14 :

ఘనంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అరుంధతి వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుంధతి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ; అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అని అన్నారు. పాఠశాలలో బాలల దినోత్సవం మహిళ సంఘం మహిళలందరం చిన్నారులతో కలిసి వేడుక జరుపుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు అవసరమయ్యే సౌకర్యాలను కల్పించేందుకు ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ నాయక్, పాఠశాల చైర్మన్ నర్సింలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సంఘం మహిళలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ డే వేడుకలు ఆనందోత్సాహంగా నిర్వహణ

జయభేరి, మేడిపల్లి :







శ్రీ చైతన్య హై స్కూల్ లో నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పిల్లల ప్రాధాన్యతను గుర్తుచేస్తూ విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, డ్రాయింగ్ & ఎస్సే రచన పోటీలు నిర్వహించగా, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రత్యేక వినోద కార్యక్రమాలు విద్యార్థులను ఆనందభరితులకు మార్చాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. పిల్లల భవిష్యత్తు దేశ భవిష్యత్తు అని గుర్తు చేస్తూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్య, నైతిక విలువల ప్రాముఖ్యతపై మాట్లాడుతూ విద్యార్థులకు ఆశీర్వచనాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది, పాల్గొన్న విద్యార్థులు అందరికీ పాఠశాల నిర్వహణ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సమాచార హక్కు ప్రచార్ సమితి (RTI) వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ సమావేశం



జయభేరి, దేవరకొండ :

సమాచార హక్కు ప్రచార్ సమితి (RTI) వారి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో స్థానిక NG కళాశాల లో నూతన కమిటీ సమావేశం నిర్వహించి,నల్గొండ జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు మండల అధ్యక్షుల నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంకు సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ ,జిల్లా అధ్యక్షులు నారమోని హరీష్, నల్గొండ జిల్లా కార్యదర్శి కేతావత్ చందు, చేతుల మీదుగా నియామక పత్రం అందుచేయడం జరిగింది. ఇట్టి నియామకం లో మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు మేరావత్ నరేష్ , మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు తరీ సురేష్, మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పొంగుపాల రమేష్ , తిప్పర్తి మండల అధ్యక్షులు బొల్లెద్దు దుర్గాప్రసాద్, మునుగోడు మండల అధ్యక్షులు దొడ్డి శ్రీహరి, కట్టంగూరు మండల అధ్యక్షుడు మన్యం చంద్రశేఖర్ ను నియమించడం జరిగినది.

## ఈనెల 16 నుంచి కళాశాలలో తరగతులు

జయభేరి, దేవరకొండ :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ బి.ఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు చదివే విద్యార్థులకు ఈనెల 16 నుంచి కళాశాలలో తరగతులు నిర్వహించబడును (క్లాసులు చెప్పబడును) అని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), దేవరకొండ ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి, సహాయ కేంద్రం 121 కోఆర్డినేటర్ డాక్టర్ వి మకట్లాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

# మక్కలకు మద్దతు ధర కరువు

- రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

జయభేరి, గార్ల, నవంబర్ 14:




మొక్కజొన్న పంటకు మద్దతు ధర లేక రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మక్కలను కొనుగోలు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు అన్యాయానికి గురవుతున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి.సక్రు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు అందుబాటులో పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని,అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ,డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శారదకు అందజేశారు.ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని,దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పంట కోత పూర్తయి చాలా రోజులు గడిచిన కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులో ప్రారంభం కాకపోవడం విచారకరమని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం కారణంగా ప్రైవేటు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువ ధరకే మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారని దీనివలన రైతులు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. తేమశాతం పేరుతో సిసిఐ పత్తి కొనుగోలు లో జాప్యం చేస్తుందని అన్నారు.గ్రామాలలో ప్రైవేటు వ్యాపారస్తులు రైతులను దోపిడికి గురి చేస్తున్నారని పంట కొనుగోలులో అధికారుల పర్యవేక్షణ ఉండాలని,రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు ఎం. మాన్య, మల్లేష్, వీరభద్రం, గణేష్, మనోహర్, రాములు, కృష్ణ, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



జయభేరి, గార్ల, నవంబర్ 14:

రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గార్ల మండలంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గార్ల మండలం దంపకం బజారుకు చెందిన రెడ్డిమల్ల నరసయ్య (65) సంవత్సరాలు ఉదయం తెల్లవారుజామున గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు తెలిపారు.ఆర్పీఎఫ్, జిఆర్పి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. జిఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పఠాన్ అమీర్ ఖాన్, వీరేష్,ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ జైపాల్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



జయభేరి, తుర్కపల్లి, నవంబర్ 14 :

ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు శుక్రవారం తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలోని పిఎసిఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సొసైటీలు ఐకెపి సెంటర్లను ప్రారంభించి ఇప్పటికీ వరి ధాన్యం కొనుగోలు నత్తనడకన నడుస్తున్నాయని వెంటనే వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, తలారి మాతయ్య, గుండెబోయిన వెంకటేశం, సిల్వేరు పెంటయ్య, జేరుపోతుల కరుణాకర్, కోట నాగరాజు, రైతులు గుండెబోయిన బాల మల్లయ్య, భూక్య బాలు, భూక్య లక్ష్మీ, భూక్య సాయి పాల్గొన్నారు.




## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

జయభేరి, మేడ్చల్ :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. దీనిలో భాగంగా శుక్రవారం మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శుక్రవారం ఏసీబీ అధికారులు కొన్ని బృందాలుగా ఏర్పడి సోదాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై కూడా గత కొన్ని రోజులుగా అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు అందడంతో ఈరోజు సోదాలు చేయడం జరిగిందన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ కొంతమంది ఎజెంట్లను ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు చేస్తున్నారని వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామని డిఎస్పీ శ్రీధర్ తెలిపారు. ప్రజలను ఎవరైనా ఏజెంట్ల ప్రలోభాలకు గురిచేస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



## ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి NDA కూటమి విజయం

- అమరం మోహన్ రెడ్డి



జయభేరి, మేడ్చల్ :

గుండ్లపోచంపల్లి మున్సిపల్లో బీహార్ NDA కూటమి విజయం సందర్భంగా పట్టణ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేసారు, ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ,మోడీ గారి నేతృత్వంలో NDA కూటమికి బీహార్ ప్రజానీకం బ్రాహ్మరథం పట్టరాని, కాంగ్రెస్ పాలనలో చేసిన అవినీతి పాపంల వెంటాడుతుంది అని అయన అన్నారు, కానీ కాంగ్రెస్ మాత్రం ప్రతి ఎన్నికలో ఓటమికి ఎన్నికల కమిషన్ని దోషిగా చిత్రికరించే పనిలో ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, PACS వైస్ చైర్మన్ జైతువాలా కిషన్, బిజెపి నాయకులు మండల రవీందర్ గౌడ్, ముక్కిడి గల్ల మహేష్ ప్రధాన కార్యదర్శులు జైతువాలా కృష్ణ, చింతలపూడి రామారావు, బిజెపి నాయకులు చెంచాల సురేష్, సుంకు నవీన్, బట్టికడి విక్రమ్, ప్రవీణ్ గౌడ్, బండారి సూరి, వినోద్, ఉద్దమర్రి అరుణ్, సుంకు నవీన్, అశోక్, మధు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



జయభేరి, తుర్కపల్లి, నవంబర్ 14 :

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులందరూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలను ముందుకు తీసుకుపోయే బాధ్యత బాలల మీద ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయులు లావణ్య, శైలజ, రాజేశ్వరి, కల్పన, శిరీష, రామలీల, స్వీటీ రెడ్డి, సబిత, నవనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటా లలితా పారాయణం




జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లో వాసవి మహిళలు ఇంటింటా లలితా పారాయణం, సౌందర్య లహరి వాసవి మాత పారాయణం లో భాగంగా సముద్రాల శ్రీనివాసులు అమృత స్వగృహంలో పారాయణం నిర్వహించినారు. చతుర్వేద్ మణికంఠ గురుజి ఆశీస్సులతో అనర్గళంగా సౌందర్య లలిత పారాయణం చదువుతాడు. చిల్డ్రన్స్ డే సందర్భంగా వామ్ సభ్యులు చతుర్వేద ను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో వామ్ అధ్యక్షురాలు చీదెళ్ళ శ్రీదేవి, కోశాధికారి సముద్రాల రేణుక వామ్ సభ్యురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జయభేరి, పరకాల, నవంబర్ 14:



పరకాల పట్టణంలోని బిట్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ పిండి యుగంధర్ గారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అందరిని అలరించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ.వర్షిని, వైస్ ప్రిన్సిపాల్ గా చంద్ర హన్సిక, ఎంఈఓ గా కావ్య అంజలి, డీఈవోగా మాదాసి అవంతిక తో పాటు ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించారు.

అనంతరం బాలల దినోత్సవం వేడుకలలో పాఠశాల ప్రిన్సిపల్ పిండి యుగంధర్, అబ్జర్వర్ శ్రీధర్, భారత ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలతో చాచా నెహ్రూ పాటలతో, నృత్యాలతో చూపరులను అందరినీ ఆకట్టుకున్నారు. తర్వాత స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఏ వర్షిని మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులకు సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకువెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ పిండి యుగేందర్ భారత దేశ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బాలల పట్ల చూపిన అపారమైన ప్రేమ, ఆప్యాయతలను గుర్తు చేస్తూ నేటి బాలలే రేపటి పౌరులంటూ, సమాజంలో చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గము వైపు ఉసిగొలుపుతున్న మొబైల్ ఫోన్స్ కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం లో అత్యున్నతమైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు, వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

జయభేరి, మేడ్చల్ :




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మేడ్చల్ పట్టణంలో విజయోత్సవ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చి , మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ,జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తల సహకారంతో ఎంతగానో శ్రమించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటరు మహాశయులు, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం సాధించామని, ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు కొడే మహేష్ కురుమ, జాకట దేవరాజ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిశల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరావు, బర్ల సంతోష్ ముదిరాజ్, రామన్నగారి సంతోష్ గౌడ్, సల్ల వెంకటేష్ యాదవ్, వినోద్ గౌడ్, బట్టు మధు, పత్తి శంకర్, దుబ్బ రామస్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

జయభేరి, పరకాల, నవంబర్ 14:




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల చైతన్య సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎస్వీ కళాశాల చైర్మన్ శ్రీనివాస్ చారి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సంతోష్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో విద్యార్థులు మత్తుకు బానిసగా ఉన్నారు అని అన్నారు. చదువుకు దూరం అవుతూ మత్తుకు బానిస అవుతూ చదువుని దూరం చేసుకుంటు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చకుండా మత్తుకు బానిసై వారి భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు. విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. యూనివర్సిటీ అధ్యక్షులు కార్యదర్శులు చెన్నూరు సాయికుమార్ బీరెడ్డి జస్వంత్ లు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్నటువంటి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని చెడు మార్గాల్లో నడవకుండా మద్యానికి బానిస కాకుండా సోషల్ మీడియాకి పరిమితం కాకుండా మహనీయుల ఆలోచన విధానాన్ని పూర్తి తీసుకుని ముందుకు సాగాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఈఎం కళాశాలలో అంతర్ జిల్లా వాలీబాల్ టోర్నీ ప్రారంభం

- క్రీడలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చేస్తాయి
- తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి

జయభేరి, మేడ్చల్ :



తెలంగాణ వచ్చిన 12సంవత్సరాల నుండి గత ప్రభుత్వాలు క్రీడా రంగానికి కేటాయించన బడ్జెట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడారంగ అభివృద్ధికి దాదాపు 800 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ లో గల మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్(ఎం ఆర్ ఈ ఎం) కళాశాలలో ప్రారంభమైనటువంటి అంతర్ జిల్లా ఎనిమిదవ సిరీస్ మహిళలు, పురుషులు 2025 వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని జిల్లాలలో క్రీడా మైదానాలను కేటాయించిన బడ్జెట్ తో పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ఒకటి నుండి రెండు ఎకరాల స్థలంలో క్రీడ మైదానాలను ఏర్పాటు చేస్తామని. దీని ద్వారా యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా క్రీడలపై దృష్టి పెట్టి మంచి మార్గంలో వెళ్లే అవకాశాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక, శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఉపయోగపడతాయని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వేముల మల్లారెడ్డి, కార్యదర్శి వేముల కృష్ణారెడ్డి, మేడ్చల్ జోన్ ఎసిపి శంకర్ రెడ్డి, తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.మల్లారెడ్డి, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుంట్ల కవిత సంచలన ట్వీట్

జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఓటమిపై సంచలన ట్వీట్ చేశారు. కర్మ ఈజ్ బ్యాక్, అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమిని ఉద్దేశిస్తూ ఆమె వ్యాఖ్యానించారు. కవితను పార్టీ నుంచి బయటకు పంపిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలో బీఆర్ఎస్ ఓడిపోవడంతో ఆమె ఈ విధంగా పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన జనం బాటలోనూ ఆమె బీఆర్ఎస్ ను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే కారు పార్టీ ఓటమికి కవిత ఎపిసోడ్ కూడా ఒక కారణమే చెప్పొచ్చు.

## వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం పై పలు ఫిర్యాదులు

- ఏసీబీ తనిఖీలు

జయభేరి, ఖమ్మం :


ఖమ్మం జిల్లా వైరాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులు చేపడుతున్న పనులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందటంతో ఈ దాడులు చేశారు. ఏసీబీ డీజీ ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పి రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ దాడులు నిర్వహించారు. ముందుగా ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు అనుసంధానంగా పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లలపై దాడులు చేసి ఆయా డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సెల్ ఫోన్లను, సబ్ రిజిస్టార్ కార్యాలయ సిబ్బంది అధికారులు సిబ్బంది ఫోన్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఓ సీనియర్ డాక్యుమెంట్ రైటర్ వద్ద సుమారు రూ. 2.90 లక్షల రూపాయల నగదును ఏసీబీ అధికారులకు లభించినట్లు తెలిసింది. ఓ డాక్యుమెంట్ రైటర్ తనకు అప్పు ఇచ్చిన వ్యక్తికి తిరిగి ఆ నగదును ఇచ్చేందుకు తీసుకువచ్చినట్లు తెలిసింది. ఆ నగదుకు సంబంధించిన అన్ని ఆధారాలను అధికారులకు సదరు డాక్యుమెంట్ రైటర్ చూపించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఏసీబీ ఏసీపీ రమేష్ మాట్లాడుతూ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం పై పలు ఫిర్యాదులు అందుతుండటంతో ఆఫీస్ మీద ఈ దాడులు చేశామని చెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ చేపించిన, తయారు చేసిన, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లను తాము క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని చెప్పారు. డాక్యుమెంట్ రైటర్లతోపాటు, కార్యాలయ అధికారులు, సిబ్బంది ఫోన్లలో నగదు బదిలీ యాప్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు లంచాన్ని డబ్బు, వస్తు, సేవా రూపంలో అడిగితే ప్రజలు వెంటనే 1064 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ ఫోన్ నెంబర్ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని చెప్పారు. పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించిన తర్వాత వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. అయితే ఏసీబీ దాడులతో డాక్యుమెంట్ రైటర్లలో అలజడి నెలకొంది.

## బెల్ట్ షాపులపై అధికారులు దాడులు

జయభేరి, నెల్లూరు:

కలిగిరి మండలంలో బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు నిర్వహించింది. కాకుటూరు బెల్ట్ షాపులో భారీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు ఎక్సైజ్ శాఖ అదుపులో వున్నాడు. గుడ్లదొన, వెలగపాడు, సిద్ధనకొండూరు, తూర్పు మాలపాలెం గ్రామాల్లో అక్రమ మద్యం పట్టివేసారు. ఒకరిపై కేసు నమోదుకు తెల్ల కాగితం పై సంతకం సేకరించారు. ముగ్గురిని వదిలేసారంటూ స్థానికులు తీవ్ర ఆరోపణలు చేసారు. ఎక్సైజ్ సిబ్బంది తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ జిల్లా ఉన్నతాధికారి వెల్లడించారు.

# శ్రీ సాయి నగర్ కాలనీలో వైన్ షాప్, పర్మిట్ రూములను ఏర్పర్చకూడదని వినతి పత్రం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని స్థానిక శ్రీ సాయి నగర్ కాలనీలో వైన్ షాప్, పర్మిట్ రూములను ఏర్పర్చకూడదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేసినారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో డిండి హైవే రోడ్ లోని శ్రీసాయి నగర్ కాలనీలో మంజీయా నాయక్ బిల్డింగ్ వద్ద నూతనముగా ఏర్పాటు చేసినటువంటి వైన్ షాప్, పక్కనే ఖాళీ స్థలంలో పర్మిట్ రూములను ఏర్పాటు చేయకూడదని బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు కలిసి వేరువేరుగా మున్సిపల్ కమిషనర్ Y.సుదర్శన్ ,ఎక్సైజ్ ఎస్సై వీరబాబు, నరసింహాలకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. శ్రీ సాయి నగర్ కాలనీలో వైన్ షాప్ దాని పక్కలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో పర్మిట్ రూములను ఏర్పాటు చేయడం తగదు అని తెలిపారు. ఏర్పాటు చేయబోయే పర్మిట్ రూమ్ కాలనీవాసులకు చాలా ఇబ్బంది కరం వాటి పక్కనే SBI బ్యాంక్ HDFC బ్యాంక్ LIC ఆఫీస్ ఉండడం పక్కనే OPEN GYM లో పిల్లలు పెద్దలు ఎక్కువగా ఉదయం, సాయంకాలం సమయాలలో పెద్దలు వ్యాయామం, పిల్లలు ఆటలు ఆడుకోవడం వంటి కార్యకలాపాలు జరుపుతుంటారు. ఆ మార్గంలో వెనక భాగంలో ఎస్సీ ఎస్టీ బాలికల వసతి గృహాలు ఉండడం వలన వైన్ షాప్, పర్మిట్ రూములు ఉన్నటువంటి మార్గంలో విద్యార్థులు నడిచి వెళ్ళేటటువంటి మార్గం కలదు దీనివలన విద్యార్థులకు, పిల్లలకు, కాలనీవాసులకు అక్కడ ఉన్నటువంటి బ్యాంక్ కస్టమర్లకు ఇబ్బంది కలిగే అవకాశాలు ఉన్నాయి. కావున మున్సిపల్, ఎక్సైజ్ శాఖ వారు గ్రహించి అట్టి ప్రదేశాలలో వైన్స్ షాప్ మరియు పర్మిట్ రూములకు పర్మిషన్ ఇవ్వకూడదని, వాటిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు లేని సమక్షంలో పెద్ద ఎత్తున కాలనీవాసులు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత వరికుప్పల ఆర్మీ శ్రీను , రెడ్డి కోటేశ్వరరావు, దొడ్డి జగతయ్య డా.లావుడియా భాషా చౌహన్, రెడ్డి యాదయ్య బిజెపి పట్టణ అధ్యక్షులు వసుకుల సుధాకర్, సంపంగి సైదులు, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అనంతగిరి ప్రదక్షిణకు భక్తుల ఆదరణ పెరుగుతోంది

జయభేరి, వికారాబాద్:

వికారాబాద్ జిల్లా అనంతగిరిలో పురాణకాలం నుంచే కొనసాగుతున్న గిరి ప్రదక్షిణకు ఇటీవలి కాలంలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అనంతపద్మనాభ స్వామి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. అనంతగిరి కొండలపై విస్తరించిన ఔషధ మొక్కలు, ప్రకృతి సోయగాలు ఈ ప్రదక్షిణకు ప్రత్యేకతను తీసుకువస్తాయి. ఉదయం వేళ ఔషధ మొక్కలను తాకుతూ నడిచే సమయంలో ఎదురయ్యే స్వచ్ఛమైన గాలి ఆయుష్షును పెంచుతుందనే, ఆయురారోగ్యాలతో ఉంటారనే భక్తుల నమ్మకం బలంగా ఉంది. గిరి ప్రదక్షిణను ఎడమ వైపు నుండి కుడి వైపు దిశగా చేస్తూ మొత్తం 24 కిలోమీటర్ల మేర సాగుతుంది. శారీరకంగా, ఆధ్యాత్మికంగా శ్రేయస్సునిచ్చే ఈ గిరి ప్రదక్షిణ ద్వారా శరీరంలోని కణాల పునరుత్పత్తి పెరుగుతుందని భక్తులు భావిస్తున్నారు. అనంతగిరి కొండలను రక్షించుకోవడమే లక్ష్యంగా కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 2019లో జరిగిన సంఘటనలను పరిగణనలోకి తీసుకుని, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని గుర్తిస్తూ ఈ యాత్రను మరింత విస్తృతంగా చేపడుతున్నారు. మొదట నలుగురు భక్తులతో ప్రారంభమైన ఈ గిరి ప్రదక్షిణ ప్రస్తుతం నాలుగు వేల మందికి పెరగడం గమనార్హం. రానున్న రోజులలో ఇంకా ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనంతగిరి కొండలు అనంతపద్మనాభ స్వామి పేరుతో ప్రసిద్ధి చెందినప్పటికీ, ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం దేవుని పేరుపై భూసమస్యలు కొనసాగుతున్నట్లు తెలియజేశారు. ప్రకృతి, భక్తి, పర్యావరణ పరిరక్షణ కలిసిన ఈ గిరి ప్రదక్షిణ అనంతగిరిలో విశేషమైన ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతోంది.

## నాచారంలో కాంగ్రెస్ సంబరాలు

జయభేరి, మేడ్చల్:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడాన్ని హర్షిస్తూ నాచారం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని భారీ విజయానికి దోహదపడ్డాయని, ప్రజల సంపూర్ణ మద్దతుతో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.


## భర్త పై భార్య, ప్రియుడు హత్యాయత్నం

జయభేరి, గుంటూరు:

గుంటూరు కృష్ణానగర్ పార్క్ వద్ద బత్తుల నాగరాజు అనే వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. తన మొదటి భార్య చల్లా ప్రశాంతి ఆమె ప్రియుడితో కలిసి హత్యాయత్నం చేసినట్లు శ్రీనివాసరావుపేటకు చెందిన బాధితుడు బత్తుల నాగరాజు ఆరోపించాడు. మొదటి భార్య అక్రమ సంబంధం పెట్టుకోవడంతో రెండవ వివాహం చేసుకొని జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. మొదటి భార్యతో ఇద్దరు పిల్లలు సంతనం కాగా, ఇద్దరు పిల్లలను పుట్టిన నెలల వ్యవధిలోనే ఆమె అమ్ముకున్నట్లు ఆరోపించాడు. ఘటనలో గాయపడిన నాగరాజు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణానగర్ పార్క్ వద్ద హత్యాయత్నం సమయంలో దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి.

# ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులుతో అభివృద్ధి పథంలో కలపాక

- సి ఎస్ ఆర్ నిధులతో శరవేగంగా అభివృద్ధి నిర్మాణ పనులు
- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ కనకారావు



జయభేరి, పరవాడ :

పరవాడ మండలం కలపాక పంచాయతీ అభివృద్ధిలో ఎన్టిపిసి సింహాద్రి సిఎస్ఆర్ పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ బొండా కనకారావు అన్నారు.ఈ మేరకు సిఎస్సార్ నిధులతో పంచాయితీలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు సర్పంచ్ కనకరావు శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సి ఎస్ ఆర్ నిధులు రూ. 10 లక్షలు,మండల గ్రాంట్ రూ. 5 లక్షలతో స్థానిక శివాలయం కు సిసి రోడ్డు, సిఎస్ఆర్ నిధులు రూ. 25 లక్షలతో స్వయంవరం గ్రామానికి డ్రైనేజీ,రూ.14 లక్షలు సిఎస్ఆర్ నిధులతో స్మశాన వాటికకు భారీ గోడ, షెడ్డు,బోర్ నిర్మాణాలు దాదాపు పూర్తి కావస్తున్నాయని,రూ.8 లక్షలు సీఎస్ఆర్ నిధులతో మరిసవానిపాలెం లో సిసి రోడ్డు,కలపాకలో సీసీ రోడ్డు నిర్మాణాలు 4 నెలల కిందటే పూర్తయ్యాయని తెలిపారు. జగనన్న కాలనీలో మండల గ్రాంట్ నుంచి ఒక బోరు, పంచాయతీ నిధులతో మరొక బోరు,మూల స్వయంవరం, పెద్ద స్వయంవరం స్మశానవాటికల్లో మండల గ్రాంట్ తో 2 బోర్లు ఏర్పాటు చేశామన్నారు.అలాగే స్వయంవరం రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి మంజూరైన సి ఎస్ ఆర్ నిధులు రూ. 18 లక్షలకు టెండర్ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని సర్పంచ్ కనకారావు తెలిపారు. ముఖ్యంగా కలపాక పంచాయతీ అభివృద్ధిలో ఎన్టిపిసి సిఎస్ఆర్ సేవలను ప్రశంసిస్తూ సిఎస్ఆర్ యాజమాన్యానికి పంచాయతీ ప్రజల తరపున సర్పంచ్ కనకారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల గ్రాంట్ తో సహకరించిన ఎంపీపీ పైలా వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ కు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు

- ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య



జయభేరి, యాదగిరిగుట్ట:

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అక్కడి ప్రజలు కాంగ్రెస్ కు ఘన విజయం అందించడం ద్వారా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు మద్దతు తెలిపారని ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో యాదగిరిగుట్ట పట్టణంలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి పాలనకు రెఫరండం అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అతని చెంప చెల్లుమనిపించారని బిఆర్ఎస్ కొద్ది రోజుల్లో కనుమరుగు అవుతుందన్నారు. కేటీఆర్ సొంత సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీపై ఎన్ని ఆరోపణలు గుప్పించిన ప్రజలు నమ్మలేదు అన్నారు. తల్లి సోనియా గాంధీ మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఇస్తే గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో తండ్రి కొడుకు అల్లుడు రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 23 మాసాల ప్రజాపాలన లో పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం,రేషన్ కార్డులు 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు మహిళకు ఉచిత బస్సు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. మొన్న కంటోన్మెంట్ లో గెలిచాము.నేడు జూబ్లీహిల్స్ గెలిచాము. రాబోయే కాలంలో స్థానిక సంస్థలన్ని ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి ఆలేరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచారానికి వెళ్లిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐన్యాల చైతన్యమహేందర్ రెడ్డి, మదర్ డైయిరీ డైరెక్టర్ కల్లెపల్లి శ్రీశైలం, పుష్పాల నర్సింహులు, కాంగ్రెస్ రాజపేట, ఆలేరు, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మంగ సత్యనారాయణ, నమిలే మహేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్,ఎరుకల హేమేందర్ ముక్కెర్ల మల్లేష్, శ్రీధర్ గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనకు పట్టం కట్టారు

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జయభేరి, హైదరాబాద్ :-

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితంతో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంచారన్న విషయం స్పష్టమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అబద్ధాలు, అవాస్తవాలు, విషప్రచారాలు చేసిన పార్టీలకు జూబ్లీహిల్స్ ఓటర్లు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాతీర్పును పరిగణనలోకి తీసుకొని తమ నోటికి తాళం వేసుకోవాలని హితవు పలికారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసి విజేత నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యదక్షతకు ఈ ఫలితం ఒక రెఫరెండమ్‌గా నిలిచిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూబ్లీహిల్స్ ప్రజల సేవలో నిమగ్నం కావాలని ఇందుకు ప్రభుత్వం తరపున అన్నివేళలా సహాకారం ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వీలైనంత త్వరగా నెరవేరుస్తామని అన్నారు. ముఖ్యంగా తాను ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన రెహ్మత్ నగర్ డివిజన్‌లో అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ కి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అసెంబ్లీ , పార్లమెంట్, కంటోన్మెంట్, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.



## ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభం

జయభేరి, పరవాడ:

విశాఖ ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బాల బాలికల రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ పోటీలు ఐకాన్ స్పోర్ట్స్ హబ్ పరవాడలో డివిఈఓ ఉమారాణి, బింశంకర్ ఆర్ ఐ ఓ., పి. మురళీధర్ ఉమెన్ కమెసిషన్ మెంబెర్ గెద్దం ఉమా కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ పోటీలు నవంబర్ 14 నుండి 16 వరకు జరుగుతాయని, ఇందులోవివిధ జిల్లాల నుండి సుమారుగా 150 మంది క్రీడాకారులు పాల్గొంచున్నారు అని ఎస్ జి ఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. వి. పుష్పలత తెలిపారు.ఈ పోటీలను సమర్ధవంతంగా నిర్వహించడం కోసం కీలకంగా వ్యవహరించిన రాంబాబు, తరుణ్ లను ఆమె అభినందనలు తెలిపారు. సంస్కృతి గ్లోబల్ స్కూల్ స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి జాతీయ స్థాయి లో కూడా మన ఆంధ్రప్రదేశ్ తరుపున పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



జయభేరి, చందంపేట :

నవంబర్ 14 భారతదేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటున్న బాలల దినోత్సవం సందర్భంగా గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లీలా రాణి మాట్లాడుతూ స్వతంత్ర భారతావానికి తొలి ప్రధానమంత్రిగా పంచశీలను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి స్వాతంత్ర సిద్ధించడానికి కారణమైన వ్యక్తిగా, చిన్నపిల్లలంటే నెహ్రూ కి ఎంతో ఇష్టమని ఆ సందర్భముగా వారి పుట్టినరోజును బాల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలియజేస్తూ ఈ సందర్భముగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎం చంద్రశేఖర్, గోవిందు కొండయ్య, జోసెఫ్ చౌదరి, రామచంద్రు, ఎల్ మధు, విజయ, డాక్టర్ సంధ్యారాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు, అలాగే విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి అందరినీ అలరించారు.

## కరాటే రాష్ట్రస్తాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



జయభేరి, దేవరకొండ :

69వ ఉమ్మడి నల్గొండ జిల్లా SGFI కరాటే పోటీలకు దేవరకొండ మండలానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు రాష్టస్తాయి పోటీలకు ఎంపికైనట్టు JKAI షాటకాన్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ తెలిపారు. అండర్ 17 బాలుర,బాలికల 58 కేజీ విభాగం నుండి గుండాల శివరామకృష్ణ, 52 కేజీ విభాగంలో కొండపల్లి అక్షయ , అండర్14 బాలుర బాలికల 46కేజీ విభాగంలో నుండి అభిష తెబాయ్ ,45 కేజీ విభాగంలో R. సాయి ప్రశాంత్ ,38 కేజీ విభాగంలో శ్రీరాముల అనంతలక్ష్మి దేవరకొండ JKAI కరాటే అసోసియేషన్ నుండి గెలుపొందారు, వారికీ దేవరకొండ SI చేతుల మీదుగా మెడల్స్ మరియు సర్టిఫికెట్ అందజేశారు. Rk సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, అలంపల్లి రాము, డాన్స్ మాస్టర్ జగన్, గుండాల వెంకట్ యాదవ్ విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భజనలు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తేలుకుంట్ల రవి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం భజనలు కార్యక్రమం ప్రారంభించినారు. అందులో భాగంగా ఈరోజు ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ వారి శిష్య బృందం చే అమ్మవారి భక్తి పాటల భజనలు వైభవంగా నిర్వహించినారు. ఈ భజనల కార్యక్రమంలో తేలుకుంట్ల రవి, భగవంతు అయ్యా, గందె శ్రీనివాస్ (రైస్ మిల్) మిర్యాల సుదర్శన్, గందె శ్రీనివాస్, సముద్రాల చంద్రశేఖర్, బి లక్ష్మీ నారాయణ, బి శ్రీనాథ్, విశ్వనాథం, సంతోష్, దొడ్డి శ్రీనివాస్, గుద్దేటి సత్యం, దొడ్డి మురళి, కల్వ తిరుపతయ్య, దామెర జగన్, పుల్లయ్య, ఆలంపల్లి విజయలక్ష్మి, ఆలంపల్లి దీపిక, ఆర్ శైలజ, జ్యోతి, తేలుకుంట్ల శైలజ, మణెమ్మ, యాదమ్మ, సముద్రాల పద్మ, శోభారాణి, నీల సత్తెమ్మ, మనమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## యువి క్రియేషన్స్ 'బైకర్' నుంచి ప్రెట్టీ బేబీ సాంగ్ రిలీజ్

చార్మింగ్ స్టార్ శర్వా తన అప్ కమింగ్ మూవీ 'బైకర్' లో మోటార్‌సైకిల్ రేసర్‌గా ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో యువి క్రియేషన్స్ ఈ సినిమాని నిర్మించింది. ఫస్ట్ లుక్, ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్ తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది.'ప్రెట్టీ బేబీ' వీడియో సాంగ్ ని రిలీజ్ చేసిన మేకర్స్ బైకర్ మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేశారు. జిబ్రాన్ ఈ పాటని అదిరిపోయే బీట్స్ తో డ్యాన్సింగ్ నెంబర్ గా కంపోజ్ చేశారు. జిబ్రాన్, యాజిన్ నిజార్, సుబ్లాషిని ఎనర్జిటిక్ వోకల్స్ తో ఆకట్టుకున్నారు. కృష్ణకాంత్ లిరిక్స్ చాలా క్యాచిగా వున్నాయి. ఈ సాంగ్ లో శర్వా, మాళవిక నాయర్ కెమిస్ట్రీ అదిరిపోయింది. శర్వా డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజింగ్ గా వున్నాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. 1990, 2000 బ్యాక్ డ్రాప్ లో సాగే "బైకర్" రేసింగ్ యాక్షన్ తో పాటు ఎమోషనల్, మల్టీ జనరేషనల్ ఫ్యామిలీ డ్రామా. స్పీడ్, అంబిషన్, హార్ట్ ఫెల్ట్ రిలేషన్‌షిప్స్ తో మూడు జనరేషన్స్ ఒకే రేసింగ్ కలతో, కుటుంబ బంధాలతో సాగే అద్భుతమైన కథ. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ జె. యువరాజ్, , అనిల్ కుమార్ పి ఎడిటర్. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్. ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. బైకర్ డిసెంబర్ 6న థియేటర్లలో రిలీజ్ కానుంది.

## వెయ్యేళ్లు ధర్మంగా వర్ధిల్లు



స్వీయ దర్శకత్వంలో త్రినాథ్ కఠారి హీరోగా నటిస్తున్న చిత్రం 'ఇట్లు మీ ఎదవ'. 'వెయ్యేళ్లు ధర్మంగా వర్ధిల్లు' ఉపశీర్షిక. సాహితీ అవాంచ కథానాయిక. బళ్లారి శంకర్ నిర్మిస్తున్నారు. ఈ నెల 21న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ నైజాంలో, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆంధ్ర, సీడెడ్‌లో రిలీజ్ చేస్తున్నాయి. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇదని, నేటి యువతకు కనెక్ట్ అయ్యే అన్ని అంశాలుంటాయని, కథలోని సందేశం కూడా ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీప్రసాద్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఆర్‌పీ పట్నాయక్, నిర్మాణ సంస్థ: సంజీవని ప్రొడక్షన్స్, రచన, దర్శకత్వం: త్రినాథ్ కఠారి.



## ఏం అందం గురూ.. చీరలో అచ్చం మహాలక్ష్మినే!

అందాల చిన్నది ఐశ్వర్యా రాజేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ చిన్నది ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెడిషనల్ లుక్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన అందాలతో అందరి మతి పొగుడుతుంది. ఐశ్వర్యా రాజేష్ తమిళంలో సినిమాలు చేస్తూ మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత కౌసల్య కృష్ణ మూర్తి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీలో తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈ అమ్మడు, తర్వాత తెలుగులో చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. వరల్డ్ ఫేమస్ లవ్, కబడ్డీ, ఇలా చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఏ మూవీతో రాని గుర్తింపు ఈ అమ్మడుకు, సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వచ్చింది. ఈ ముద్దుగుమ్మ అనిల్ రావుపూడి దర్శకత్వంలో వెంకటేష్ సరసన, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యం పాత్రలో సాధారణ గృహిణిలా నటించి తన నటనతో ప్రతి ఒక్కరి మనసులో ఒదిగిపోయింది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ఈ చిన్నది ప్రస్తుతం వరసగా సినిమాలు చేస్తున్నట్లు టాక్, ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అందాల తారా, తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ చీరకట్టులో సింపుల్ లుక్‌లో తన అందాలతో రచ్చ చేసింది. ప్రస్తుం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీటిని చూసిన తన ఫ్యాన్స్ ఎరుపు రంగు చీరలో అచ్చం మహాలక్ష్మిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## టాలీవుడ్‌పై 'రివాల్వర్ రీటా' గురి.. హిట్ దక్కితే పాగా వేసినట్టేనా?

నేను లోకల్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్.. పక్కింటి అమ్మాయి క్రేజ్ సొంతం చేసుకుంది. గ్లామర్ క్యారెక్టర్లకు దూరంగా ఉంటూనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ స్టార్ హీరోయిన్ స్టేటస్ సొంతం చేసుకుంది. నేచురల్ స్టార్ నాని నుంచి సూపర్ స్టార్ మహేష్‌బాబు, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ వరకు దాదాపు అందరు స్టార్ హీరోల పక్కన హీరోయిన్‌గా నటించింది. మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ రజినీకాంత్‌తో స్క్రీన్ షేర్ చేసుకుని అభిమానులను ఉర్రూతలూగించింది ఈ జాతీయ అవార్డు అందుకున్న నటి. మహానటి సావిత్రి జీవిత చరిత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది కీర్తి సురేష్. 2018లో విడుదలైన 'మహానటి' సినిమా ఆమె కెరీర్‌కు టర్నింగ్ పాయింట్. ఆ సినిమాలోని నటనకు జాతీయ అవార్డు సాధించింది కీర్తి. టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా నిలిచింది. కానీ ఆ తర్వాత ఆమె చేసిన సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేదు. 'మిస్ ఇండియా', 'గూఢచారి 2', 'అన్నా అత్తే' వంటివి బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. 'రంగ్ దే', 'దసరా'లో హీరోయిన్‌గా చేసినా హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలతో హిట్ అందుకోలేక పోయింది కీర్తి. తాజాగా 'రివాల్వర్ రీటా'తో మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రతో ప్రేక్షకులను పలకరించబోతోంది కీర్తి సురేష్. 'రివాల్వర్ రీటా' ఒక విభిన్నమైన యాక్షన్ ఎంటర్‌టైనర్. కీర్తి సురేష్ టైటిల్ రోల్‌లో రివాల్వర్ ను స్పిన్ చేస్తూ, గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపిస్తుంది. దర్శకుడు చందు మొండేటి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మహానటి తర్వాత మరో బలమైన క్యారెక్టర్ ఈ సినిమాలో లభించినట్టు అనిపిస్తోంది. 'మహానటి'లో సావిత్రి లాంటి లెజెండరీ పాత్రను పోషించిన కీర్తి.. ఇప్పుడు యాక్షన్ హీరోయిన్‌గా మారింది. గతంలో 'పెంగ్విన్' వంటి థ్రిల్లర్‌తో కూడా బాక్సాఫీస్ దగ్గర మెప్పించలేకపోయింది. కానీ ఈసారి స్క్రిప్ట్ బలంగా ఉందని చిత్ర యూనిట్ చెబుతోంది. కీర్తి సురేష్ గతంలో 'నేను లోకల్', 'సర్కారు వారి పాట'లో హీరోయిన్‌గా మెప్పించింది. కానీ హీరోయిన్ ఓరియెంటెడ్ పాత్రలో హిట్ కోసం ఎదురుచూస్తోంది. 'రివాల్వర్ రీటా'తో మరోసారి హిట్ ట్రాక్ ఎక్కుతుందా? అని ఆమె అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పోస్టర్స్ చూస్తే ఆమె ఈసారి హిట్ కొడుతుందనే అనిపిస్తోంది. యాక్షన్ సీక్వెన్స్‌లు, డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. మహానటి తర్వాత మరో సక్సెస్ దక్కే అవకాశం ఉంది. అభిమానులకు ఆశలు పెంచుతున్న రివాల్వర్ రీటా సినిమా నవంబర్ 28వ విడుదలకు రెడీగా ఉంది. ఈ సినిమాతో మరోసారి కీర్తి సురేష్.. భారీ హిట్ అందుకోవాలని కోరుకుంటున్నారు ఆమె అభిమానులు.



## తల్లి చేతుల మీదుగా అవార్డులను అందుకున్న మధుర క్షణాల్ని గుర్తు చేసుకున్న సుప్రీం హీరో




సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ తాజాగా వేసిన పోస్ట్ గమనిస్తే తన తల్లిపై ఎంత ప్రేమ ఉందో మరోసారి చెప్పకనే చెప్పినట్టుగా కనిపిస్తుంది. రోడ్డు ప్రమాదం నుంచి బయటపడిన తరువాత సాయి దుర్గ తేజ్ మరో జన్మను ఎత్తినట్టుగా ఎంతో జాగ్రత్తగా జీవిస్తున్నారు. అందరికీ రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. హెల్మెట్ ప్రాధాన్యాన్ని కూడా చెబుతుంటారు.
తాజాగా సాయి దుర్గ తేజ్ తనకు వచ్చిన అవార్డు, ఆ అవార్డుని అమ్మ విజయ దుర్గ గారి చేతుల మీదుగా అందుకోవడం గురించి పోస్ట్ వేశారు. పిల్లా నువ్వులేని జీవితం సినిమాకి గాను డెబ్యూ హీరోగా సినీ మా అవార్డును సాధించారు. అయితే ఆ మొదటి అవార్డుని తల్లి చేతుల మీదుగా సాయి దుర్గ తేజ్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ ఈ పునర్జన్మలో మొదటి అవార్డుని కూడా తల్లి చేతుల మీదుగానే సాయి దుర్గ తేజ్ తీసుకున్నారు. యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ & స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025లో మోస్ట్ డిజైరబుల్ స్టార్ (మేల్) అవార్డుని తీసుకున్న క్షణాల గురించి సాయి దుర్గ తేజ్ ఎమోషనల్‌గా స్పందించారు. 'నా మొదటి జీవితంలో మొదటి అవార్డుని అమ్మ చేతుల మీదుగా తీసుకున్నాను.. నా పునర్జన్మలో మళ్లీ నా మొదటి అవార్డుని అమ్మ చేతుల మీదుగానే తీసుకున్నాను.. ఏ జన్మలో ఏ పుణ్యం చేసుకున్నానో తెలీదు.. నీకు కొడుకుగా పుట్టాను అమ్మా' అంటూ సాయి దుర్గ తేజ్ తన మధుర క్షణాల్ని గుర్తు చేసుకున్నారు.
సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష'తో బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు భారీ బడ్జెట్‌తో తీస్తున్న పాన్‌ఇండియా యాక్షన్ డ్రామా 'SYG: సంబరాల ఏటి గట్టు'తో అందరినీ మెప్పించబోతోన్నారు. ఈ చిత్రం కోసం సాయి దుర్గ తేజ్ తన శరీరాకృతిని మార్చుకున్న తీరు ఇప్పటికే అందరిలోనూ అంచనాల్ని పెంచేసింది. 'సంబరాల ఏటి గట్టు' నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ట్రేడ్ సర్కిల్స్‌లో బజ్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**